08.12.2003

## విదేశాల్లో విద్యనభ్యసించే భారతీయ విద్యార్థుల నివాస (రెసిడెన్షియల్) హోదాల్లో మార్పులు - డిసెంబరు 8, 2003

విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న భారతీయ విద్యార్థుల నుంచి, రిజర్వు ్యాంకుకు పై విషయంపై అనేక విజ్ఞప్తులు అందుతున్నాయి. తాము ాంకేతికంగా విద్యార్థులమైనప్పటికీ, తమ ఖర్చుల్లో చాలావరకు ్వదేశం నుండి వచ్చే నిధులపై ఆధారపడటం లేదని, ఈ కారణంగా ామను నాన్ రెసిడెంట్ భారతీయులుగా పరిగణించాలనేదే వారి ాదన. చాలా సందర్భాలలో వారికి పని చేసుకోవడానికి ఆయా దేశాల ుంచి అనుమతులూ లభిస్తున్నాయి. వారు కొన్ని ఆర్థిక వ్యవహారాలు ిర్వ ర్తిస్తున్నారు. కనుక, “భారతీయుని (నాన్ రెసిడెంట్ ఇండియన్)” ుదం పునర్నిర్వచించాలని వారు కోరుతున్నారు. 'Fema' చట్టంలో ేర్కొన్న రెసిడెంట్ (స్థానిక) ఇండియన్ నిర్వచనము, శాశ్వత నివాస ుద్దేశ్యం లేకపోయినా, భారతీయ విద్యార్థి విదేశాల్లో ఉండే సమయం ంతని నిర్ణయించలేని దృష్ట్యా, విదేశీ భారతీయ విద్యార్థులందరినీ ఫమా చట్టం ప్రకారం (స్థానికేతర) ప్రధాన భారతీయులుగానే ఎన్ఆర్ఐ) పరిగణించాలని బ్యాంకు నిర్ణయించింది.

ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) గా ప్రవాసీ విద్యార్థులు ఇకపై ారతదేశం నుండి క్రింద పేర్కొన్న చెల్లింపులు పొందవచ్చును.

1) భారతదేశంలో గల సమీప బంధువుల నుండి, చదువుతో సహా అయ్యే జరుగుబాటు (మెయిన్‌టెనెన్స్) ఖర్చుల కోసం,

స్వంత ధృవీకరణ పత్రంపై, లక్ష డాలర్ల వరకూ పొందవచ్చును.

2) భారతదేశంలో గల అధీకృత డీలర్లతో గల ఖాతా నిల్వల నుండి, ఆ ఖాతాలో జమ అయిన అమ్మకపు సొమ్ము నుండి ఒక బిలియన్ డాలర్ల వరకు కూడా పొందడానికి ఈ విద్యార్థులు అర్హులవుతారు.

3) స్థానికేతర భారతీయుల (ఎన్ఆర్ఐ ల) కు ఫెమా కల్పించిన అన్ని సౌకర్యాలు వీరికి కూడా వర్తిస్తాయి.

4) స్థానిక (రెసిడెంట్) భారతీయులుగా తీసుకొన్న విద్యా సంబంధమైన లేదా తదితర ఋణాలను యధావిధిగా కొనసాగించుకోవచ్చును.

ఇప్పుడు జారీ చేసిన ఈ ఆదేశాలు, విద్యాన్వేషణ కోసం ------ ఫారిన్ ఎక్స్ఛేంజ్ ద్రవ్య వినియోగానికి సంబంధించి, ఫెమా నిబంధనలను ఏ మాత్రం నీరు కార్చడం లేదని బ్యాంకు స్పష్టం చేస్తోంది.

**అజిత్ ప్రసాద్**

మేనేజర్

పత్రికా ప్రకటనః 2003 - 2004/710